News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :259 | ఖమ్మం | బుధవారం అక్టోబర్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బ్యారేజీల బాధ్యత నిర్మాణ సంస్థలదే

- వారు చేయాల్సిన పనులకు ప్రభుత్వం నుంచి నిధులా
- నీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించిన సీఎం రేవంత్‌రెడ్డి
- తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు నీరు తరలించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం



మేడిగడ్డ సహా మిగిలిన బ్యారేజీల మరమ్మతులు, ఇతర పనులన్నీ ఒప్పందం ప్రకారం పూర్తిచేయాల్సింది నిర్మాణ సంస్థలేనని, ఈ విషయంలో గట్టిగా వ్యవహరించి వారితోనే చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. జరిగిన తప్పులు సరిదిద్దుకుని పని పూర్తిచేయాలి తప్ప.. ఇన్వెస్టిగేషన్స్, ఇతర పనులకు ప్రభుత్వమే నిధులు ఇవ్వాలని అడగడం సరికాదని, ఈ విషయంలో స్పష్టతతో ముందుకెళ్లాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుమ్మిడిహెట్టి నుంచి నీటిని మళ్లించే పనులు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, రాష్ట్రంలోని డ్యాంల భద్రతపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి రాసిన లేఖ తదితర అంశాలపై మంగళవారం సీఎం సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఈలు సుధాకర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, విజయభాస్కరరెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, సీఎంవో అధికారులు శేషాద్రి,

వివరాలు 2లో..

## ప్రజా వ్యతిరేక పాలకులు ఈసారి ఇంటికే



- డీఎంకే ప్రభుత్వంపై నటుడు, టీవీకే అధినేత విజయ్ తీవ్ర విమర్శలు
- కావేరి డెల్టా రైతుల విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో పంటలు నీటిపాలయ్యాయని ధ్వజం
- మొలకెత్తిన ధాన్యంతో ప్రభుత్వ వ్యతిరేకతను పోల్చిన విజయ్
- రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏటా ఇదే దుస్థితి పునరావృతమవుతోందని ఫైర్

వివరాలు 2లో..

## మరో 2 కొత్త జిల్లాలు



- తూర్పుగోదావరి జిల్లాలోకి చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లు
- ప్రభుత్వానికి ప్రాథమికంగా నివేదించిన మంత్రివర్గ ఉపసంఘం
- నేడు మరోసారి సమావేశం.. మరిన్ని మార్పులు, చేర్పులకు అవకాశం

వివరాలు 2లో..



## హాలీవుడ్ షూటింగ్‌లు హైదరాబాద్‌లో జరగాలి

### కార్మికులకు 20 శాతం వాటా ఇస్తేనే టికెట్ ధరల పెంపు..

- ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమన్న ముఖ్యమంత్రి
- ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని వ్యాఖ్య
- హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం

హాలీవుడ్ షూటింగ్‌లు హైదరాబాద్?లో జరగాలని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. సినీ కార్మికులు అండగా ఉంటే హాలీవుడ్ ను హైదరాబాద్ కు రప్పిస్తానని అన్నారు. మంగళవారం (అక్టోబర్ 28) హైదరాబాద్ యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన సీఎంకు సినీ కార్మికుల అభినందన సభలో మాట్లాడిన సీఎం..తెలుగు పరిశ్రమ ఆస్కార్ స్థాయికి ఎదిగిందంటే అది కార్మికుల కృషి వల్లనేనని కొనియాడారు.సినీ కార్మికుల కష్టాలు తనకు తెలుసని, కార్మికుల అండ ఉంటే హాలీవుడ్‌ను కూడా హైదరాబాద్‌కు తీసుకొస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమ కోసం స్థలాలు, కార్మికుల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు నిర్మిస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలుగు సినిమాను ప్రపంచ సినిమాకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తామని అన్నారు.
ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమను 'మదరాసి' అని పిలిచేవారని.. ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించడానికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజ నటుల సహకారంతోనే పరిశ్రమ హైదరాబాద్‌లో స్థిరపడిందని తెలిపారు. సినీ కార్మికుల కోసం మణికొండలో 10 ఎకరాల స్థలం కేటాయించి, చిత్రపురి కాలనీ ఏర్పాటుకు కృషి చేసిన డా. ప్రభాకర్ రెడ్డి సేవలను ప్రశంసించారు.
కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్.. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు.
సినీ కార్మికుల శ్రమ తనకు తెలుసునని.. ఆస్కార్ స్థాయికి తెలుగు పరిశ్రమ వెళ్లింది అంటే కారణం కార్మికులేనని

వివరాలు 2లో..

## సాక్షులను బెదిరిస్తే ఇకపై నేరుగా ఎఫ్ఐఆర్... సుప్రీంకోర్టు కీలక తీర్పు



- సాక్షుల బెదిరింపు కేసుల్లో కోర్టు ఫిర్యాదు అక్కర్లేదన్న సుప్రీం
- పోలీసులే చర్యలు తీసుకోవచ్చని స్పష్టీకరణ
- కోర్టు నుంచి రాతపూర్వక ఫిర్యాదు అవసరం లేదని స్పష్టీకరణ
- ఐపీసీ సెక్షన్ 195ఏపై సర్వోన్నత న్యాయస్థానం స్పష్టత
- ఈ విషయంలో కేరళ, కర్ణాటక హైకోర్టుల తీర్పులను తోసిపుచ్చిన ధర్మాసనం

కేసుల్లో సాక్షులను బెదిరించడంపై సుప్రీంకోర్టు మంగళవారం ఒక చారిత్రక తీర్పు వెలువరించింది. తప్పుడు సాక్ష్యం ఇవ్వాలంటూ సాక్షులను బెదిరించడం (ఐపీసీ సెక్షన్ 195ఏ) కాగ్నిజబుల్ నేరమని స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలపై పోలీసులు కోర్టు నుంచి ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు అవసరం లేకుండానే నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేపట్టవచ్చుని

వివరాలు 2లో..

## తీరం దాటిన 'మొంథా' తుపాను

- మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటిన మొంథా తుపాను
- నర్సాపురం సమీపంలో తీరాన్ని తాకినట్టు విపత్తుల సంస్థ వెల్లడి
- రానున్న 6 గంటల్లో బలహీనపడనున్న తీవ్ర తుపాను
- బుధవారం పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఉత్తర కోస్తా, గోదావరి జిల్లాలకు వర్ష సూచన
- రాయలసీమ జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడొచ్చని అంచనా



ఆంధ్రప్రదేశ్‌ను వణికించిన 'మొంథా' తీవ్ర తుపాను తీరాన్ని దాటింది. మంగళవారం రాత్రి 11:30 గంటల నుంచి 12:30 గంటల మధ్య మచిలీపట్నం-కాకినాడ మధ్య నర్సాపురం సమీపంలో ఇది తీరాన్ని దాటినట్టు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. తీరం దాటే

వివరాలు 2లో..

## దివ్యాంగుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం



దివ్యాంగుల ఫించన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి కాంగ్రెస్ సర్కారు విస్మరించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. దివ్యాంగుల సంక్షేమం పట్ల సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ దివ్యాంగుల సెల్ రాష్ట్ర

వివరాలు 2లో..

## హైదరాబాద్ అభివృద్ధి భాజపాతోనే

- ప్రజలకు సేవచేసే వారికే ఓటేయండి
- ఆ మూడు పార్టీలూ ఒక్కటే
- జూబ్లీహిల్స్ ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని.. భారత రాష్ట్ర సమితి పదేళ్లు మాటలతో మాయ చేసిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం... మూడు పార్టీలూ ఒక్కటేనని ఆరోపించారు. వసతుల కొరత, సమస్యలతో భాగ్యనగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. అభివృద్ధి చెందాలంటే భాజపా గెలవాలన్నారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

- ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు
- సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన
- హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా
- చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్

వివరాలు 2లో..



## 8వ వేతన సంఘానికి కేబినెట్‌ఆమోదం..

### భారీగా పెరగనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు!

- 8వ కేంద్ర వేతన సంఘం విధివిధానాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల పెంపుపై సిఫార్సులు
- నియామకం జరిగిన 18 నెలల్లోగా కమిషన్ నివేదిక సమర్పణ



- దేశ ఆర్థిక పరిస్థితి, రాష్ట్రాలపై ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోనున్న సంఘం
- సుమారు 50 లక్షల ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం
- 2026 జనవరి 1 నుంచి సిఫార్సులు అమల్లోకి వచ్చే అవకాశం

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను గెలిపించాలని మైనార్టీ నేతలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం గోల్కొండ హోటల్‌లో మైనార్టీ నేతలతో ఆయన సమావే శమై ఎన్నికల ప్రచారంపై చర్చించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు 2లో..

# హైదరాబాద్ అభివృద్ధి భాజపాతోనే

- మొదటి పేజి తరువాయి

భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి.. అమలు చేయలేదని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో గెలిచిన భారత రాష్ట్ర సమితి తెలంగాణను మోసం చేసిందన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పి తమ కుటుంబాన్ని బంగారం చేసుకున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించింది ఒవైసీలే: జూబ్లీహిల్స్ నియోజకవర్గం సమస్యలతో సతమతమవుతోందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా స్ట్రీట్‌లైట్లు వేయడానికి కూడా డబ్బులు లేవని ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, సనత్‌నగర్‌లలా.. జూబ్లీహిల్స్ ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో కబ్జాలు, అక్రమాలు, రౌడీయిజం, నేరాలు విపరీతంగా పెరిగిపోయాయనీ.. ప్రజలపై అక్రమ కేసులు పెట్టి వేధించారని విమర్శించారు. ప్రజలకు ఎవరు సేవ చేస్తారో వారికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఒవైసీలు నిర్ణయించారని, ఆయన గతంలో మజ్లిస్ అభ్యర్థి అని ఓటర్లు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా మూసీ ప్రక్షాళన పేరుతో డబ్బులు దండుకుంటోందని ఆరోపించారు. ఆ పార్టీ తెలంగాణ నిరుద్యోగులను మోసం చేసిందని, యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, మహిళలకు ఇస్తామన్న రూ.2,500, స్కూటీలు, తులం బంగారం ఏమయ్యాయని ప్రశ్నించారు.

మోదీ పాలనలో అవినీతి లేదు..: ప్రధాని మోదీ మహిళల కోసం రుణాలు ఇస్తామని చెప్పినా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి లేదన్నారు. అయోధ్యలో రామాలయాన్ని నిర్మించారని.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ ప్రశాంతంగా ఉందని వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ.700 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. చర్లపల్లి, బేగంపేట్ రైల్వేస్టేషన్లు కూడా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. బస్తీ దవాఖానాలు, మధ్యాహ్న భోజన పథకం, పిల్లల యూనిఫాంలకు కేంద్రమే డబ్బులు ఇస్తోందని తెలిపారు.

కీలక నేతలతో విస్తృత ప్రచారం: జూబ్లీహిల్స్‌లో భాజపా రాష్ట్ర కీలక నేతలంతా విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఎర్రగడ్డ డివిజన్‌లో, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శ్రీనగర్‌కాలనీ, ఎల్లారెడ్డిగూడలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎంపీలు ఈటల రాజేందర్, డి.కె.అరుణ, ఆర్.కృష్ణయ్య, రఘునందన్‌రావు, శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత మురళీధర్‌రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు.

**ఎరువులపై పోషకాధారిత రాయితీ చరిత్రాత్మకం: కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై కిషన్‌రెడ్డి హర్షం**

ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు పోషకాధారిత రాయితీ(ఎన్‌బీఎస్) అమలు చేయాలన్న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం చరిత్రాత్మకమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశంసించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కేంద్ర క్యాబినెట్ మంగళవారం మరో గొప్ప నిర్ణయం తీసుకుంది. రైతులపై ఎరువుల ధరల భారం పడకుండా, ఉత్పత్తి కంపెనీలపై ఆర్థికభారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల పోషకాధారిత రాయితీ అమలు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో రైతుల అవసరాలకు సరిపోయే యూరియాను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసింది. రామగుండంలో ఎరువుల ఉత్పత్తిని పునరుద్ధరించింది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# 8వ వేతన సంఘానికి కేబినెట్‌ఆమోదం..
# భారీగా పెరగనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు!

8వ వేతన సంఘం నిబంధనలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మంగళవారం (అక్టోబర్ 28) ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్‌భేటీలో 8వ వేతన సంఘం కూర్పు, నియమనిబంధనలు, కాలవ్యవధిని కేబినెట్? ఆమోదించింది. ఈ నిర్ణయంతో రక్షణ సేవల సిబ్బందితో సహా దాదాపు 50లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్లకు వర్తిస్తుంది. వేతన సంఘం సిఫారసులతో ఉద్యోగులకు జీతాలు పెరిగే ఛాన్స్? ఉంటుంది. వేతన సంఘం ఏర్పాటు తేదినుంచి 18 నెలల్లోగా సిఫారసులు సమర్పించనుంది. వేతన సంఘం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఇతర ప్రయోజనాలను సమీక్షించి సవరణలను అందించనుంది. 2025 జనవరిలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రకటించినప్పటికీ దాని ఏర్పాటు, పనితీరు మార్గదర్శకాలను ఇప్పుడు కేంద్ర కేబినెట్? ఆమోదించింది. కేంద్ర వేతన సంఘం ) అనేది భారత ప్రభుత్వం ఏర్పాటు చేసే ఒక స్వతంత్ర సంస్థ. దీనికి ఛైర్మన్?, పార్ట్ టైం మెంబర్?, మెంబర్? సెక్రటరీ ఉంటారు. ఇది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ సైనికులు, పెన్షనర్ల భత్యాలు, పెన్షన్లు, ఇతర ప్రయోజనాలను సమీక్షించి, సిఫార్సులు చేస్తుంది. 1946లో మొదటి సంఘం ఏర్పాటు చేశారు. సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ఈ సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.దేశ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణం, ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుని, జీతాల్లో 20-35శాతం పెరుగుదలకు దారితీస్తాయి. ప్రస్తుతం 8వ సంఘం 2025 జనవరి 16న ఏర్పాటు ప్రకటించారు. 2025 అక్టోబర్ 28న దాని నిబంధనలు ( ఆమోదించింది కేబినెట్?.

**8వ వేతన సంఘం అమలు..**

7వ వేతన సంఘం సిఫార్సులు 2016 జనవరి 1 నుంచి అమలులో ఉన్నాయి. అదే ట్రెండ్? కొనసాగితే.. 8వ సంఘం సిఫార్సులు 2026 జనవరి 1 నుంచి అమలులయ్యే అవకాశం ఉంది.వేతన సంఘాన్ని ప్రతి 10 ఏళ్లకు ఒకసారి నియమిస్తారు.

**ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పేనా?..**

ఈ సంఘం సిఫార్సులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల్లో 20నుంచి-30% పెరుగుదలకు ఉండొచ్చని తెలుస్తోంది. అదనంగా పెన్షన్లు, భత్యాలు, ఇతర ప్రయోజనాలు కూడా పెరిగే ఛాన్స్? ఉంది. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు ,పబ్లిక్ సెక్టార్ యూనిట్లపై కూడా ప్రభావం ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# బ్యారేజీల బాధ్యత నిర్మాణ సంస్థలదే

- మొదటి పేజి తరువాయి

మాణిక్‌రాజ్, కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. మేడిగడ్డ సహా మిగిలిన బ్యారేజీల నిర్మాణానికి సంబంధించి ఒప్పందంలోని నిబంధనలపై సీఎం సమీక్ష జరిపారు. ఒప్పందం ప్రకారం చేయాల్సిన పనులను నిర్మాణ సంస్థలు ఎందుకు చేయడంలేదని సీఎం నిలదీసినట్టు, పనులు పూర్తిచేయడం వారి బాధ్యత అని, గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరగడానికి వీల్లేదని స్పష్టంచేసినట్టు తెలిసింది. అనంతరం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ రాష్ట్రంలోని డ్యాంల భద్రతపై ఇటీవల రాసిన లేఖలో పేర్కొన్న అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. లేఖలో పేర్కొన్న విధంగా ప్రాజెక్టుల వారీగా అధ్యయనం నిర్వహించి నివేదిక ఇవ్వాలని అదేశాలిచ్చారు. నివేదిక అందిన తరువాత తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై వచ్చే నెల రెండో వారంలో మరోమారు సమీక్ష నిర్వహిస్తానన్నారు.

**తుమ్మిడిహెట్టి నుంచి 80 టీఎంసీలు తరలించేలా..**

ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా గతంలో ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. తుమ్మిడిహెట్టి నుంచి శ్రీపాద ఎల్లంపల్లి బ్యారేజీకి కాకుండా సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగునీటిని అందించడంతోపాటు మొత్తం 80 టీఎంసీలు తరలించేలా ప్రణాళికలు ఉండాలని స్పష్టంచేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులోని పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేలా అంచనాలు రూపొందించాలని, బుంగలు పడి వినియోగంలో లేని సుందిళ్ల బ్యారేజీకి అవసరమైన మరమ్మతులు చేపట్టి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సుందిళ్ల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటిని తరలించేలా అంచనాలు ఉండాలని సీఎం స్పష్టంచేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ వివరించారు. ఉప ఎన్నికలో పార్టీని గెలిపించి రాష్ట్ర ప్రభుత్వానికి మరింత మద్దతివ్వాలని ఆయన కోరారు. మైనార్టీల సమస్యలను ఈ సందర్భంగా వారు వివరించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మహేశ్‌కుమార్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కలిసి పనిచేస్తామని మైనార్టీ నేతలు ఆయనకు తెలిపారు.

# దివ్యాంగుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కన్వీనర్ కొల్లి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో దివ్యాంగులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రం దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాల లాంటి ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేస్తోందని, రిజర్వేషన్లు కల్పిస్తూ ఉపాధి అవకాశాల విస్తరణకు కృషి చేస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో దివ్యాంగులు భాజపాకు మద్దతిచ్చి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర క్యాబినెట్ రైతులకు మేలు చేసేలా ఎరువులపై పోషకాధారిత రాయితీ ఇస్తూ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని రామచందర్‌రావు ఒక ప్రటకలో అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు తెరవకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఆరోపించారు.

# హాలీవుడ్ షూటింగ్‌లు హైదరాబాద్‌లో జరగాలి

- మొదటి పేజీ తరువాయి

అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మంగళవారం (అక్టోబర్ 28) హైదరాబాద్ యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన సినీ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఇక నుంచి సినిమా టికెట్ ధర పెంచాలంటే కార్మికులకు 20 శాత ఇవ్వాలని అన్నారు. వాటా ఇస్తేనే టికెట్ల పెంపుకు జీవో ఇస్తామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం నంది అవార్డులను పట్టించుకోలేదని అన్నారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుమీదు.. గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ప్రకటించి చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. హాలీవుడ్‌ను హైదరాబాద్ కు తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా సీఎం అన్నారు. చిన్న సినిమాలను తక్కువచేసి చూసే ప్రసక్తే లేదని చెప్పారు. సినీ కార్మికులు అండగా ఉంటే హైదరాబాద్ కు హాలీవుడ్ తీసుకొస్తానని అన్నారు.పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కృష్ణానగర్ ప్రాంతంలో సినీ కార్మికుల పిల్లలు చదువుకునేందుకు

3-4 ఎకరాల్లో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల నిర్మిస్తామని అన్నారు. కార్మికుల కోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని.. ప్రభుత్వం తరఫున రూ.10 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీలో సినీ పరిశ్రమకు ఒక చాప్టర్ కేటాయిస్తామని అన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలకులు ఈసారి ఇంటికే

నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్.. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కావేరి డెల్టా ప్రాంతంలో ధాన్యం కొనుగోళ్లు, వరద నష్టాల విషయంలో ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. రైతుల జీవితాల పట్ల ఉదాసీనత చూపుతూ వారిని మోసం చేస్తోందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తీవ్రంగా ధ్వజమెత్తారు.డెల్టా ప్రాంతాన్ని ముంచెత్తుతున్న ఎడతెరిపిలేని వర్షాలు వరి పంటలను నాశనం చేయడమే కాకుండా, డీఎంకే ప్రభుత్వ అసమర్థతను, నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేశాయని విజయ్ అన్నారు. "నీటికి నాని మొలకెత్తిన ధాన్యం గింజల్లాగే, డీఎంకే ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో నిరసన కూడా మొలకెత్తి, పెరిగి, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.కురుస్తున్న వర్షాల నుంచి మిగిలిన ధాన్యం నిల్వలను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తక్షణ చర్యలు తీసుకోలేకపోయిందని విజయ్ ప్రశ్నించారు. "రైతులపై నిజంగా శ్రద్ధ ఉన్న ప్రభుత్వం వారి జీవనోపాధిని కాపాడటానికి, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సహాయపడుతుంది. కానీ ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తూ, రైతులు కష్టపడి పండించిన పంట వర్షానికి కుళ్లిపోయేలా చేసి పేద రైతులను అణిచివేస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న పేద రైతులకు సకాలంలో కొనుగోళ్లు, గిట్టుబాటు ధర లభించే వ్యవస్థ ఉండాలని విజయ్ నొక్కి చెప్పారు. "ప్రతి ఏటా ఇదే దయనీయ పరిస్థితి పునరావృతమవుతోంది. రైతులు తమ పంటను అమ్ముకొని సంపాదించుకోకుండా స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటుందా?" అని ఆయన నిలదీశారు.డెల్టా ప్రాంత ప్రయోజనాలకు తామే కాపలాదారులమని డీఎంకే చెప్పుకోవడాన్ని విజయ్ ఎద్దేవా చేశారు. "స్టాలిన్ తాను డెల్టా బిడ్డనని గొప్పలు చెప్పుకుంటారు, కానీ ఏటా రైతుల పంటలు వర్షాలకు నాశనమవుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోంది. ఇలాంటి నష్టాలను నివారించడానికి ముందస్తు చర్యలు ఉండక్కర్లేదా? పండించిన ధాన్యాన్ని కాపాడటానికి నిల్వ సౌకర్యాలు మెరుగుపరచవద్దా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

నిల్వ ఉంచిన బస్తాల్లోనే ధాన్యం మొలకెత్తినట్లే, డీఎంకేపై ప్రజా వ్యతిరేకత కూడా ప్రజల మనసుల్లో మొలకెత్తడం ప్రారంభమైందని, ఈ అసంతృప్తి త్వరలోనే బలపడి ప్రజా వ్యతిరేక పాలకులను ఇంటికి పంపిస్తుందని విజ య్ అన్నారు. రైతు వ్యతిరేక కార్యకలాపాలను తక్షణమే నిలిపివేసి, ఈశాన్య రుతుపవనాల నేపథ్యంలో పంటలను, ప్రజలను కాపాడటానికి యుద్ధప్రా తిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మరో 2 కొత్త జిల్లాలు

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని.. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాల సరిహద్దుల్లో మార్పులు, చేర్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ప్రాథమిక నివేదికలో పేర్కొంది. మార్కాపురం, మదనపల్లె కేంద్రాలుగా రెండు కొత్త జిల్లాలు, పుంగనూరు/పీలేరు, అద్దంకి, గిద్దలూరు, మడకశిర కేంద్రాలుగా నాలుగు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుచేయాలని సూచించింది. 10 జిల్లాల్లోని రెవెన్యూ డివిజన్లు, మండలాల్లో మార్పుచేర్పులు చేయాలని ప్రతిపాదించింది. అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఉపసంఘం రూపొందించిన ప్రాథమిక నివేదికపై మంగళవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అశాస్త్రీయ విభజనను సరిదిద్దేందుకు దీన్ని ఉపయోగించుకోవాలని, రెవెన్యూ డివిజన్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని నిర్దేశించారు. అందుకు అనుగుణంగా ఉపసంఘం బుధవారం మరోసారి సమావేశమై చర్చించి నివేదిక తయారుచేయనుంది.

చింతూరు, రంపచోడవరం డివిజన్ల పరిధిలోని గ్రామాలు జిల్లా కేంద్రమైన పాడేరుకు దూరంగా ఉన్నాయి. వీటితో ప్రత్యేక జిల్లా ఏర్పాటుచేసినా చిన్నదిగా అవుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే 26 జిల్లాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు డివిజన్లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. దీంతో ఆ జిల్లాలో రెవెన్యూ డివిజన్ల సంఖ్య నాలుగు అవుతుంది. మండలాల సంఖ్య 19 నుంచి 30కి పెరుగుతుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు రెవెన్యూ డివిజన్ మాత్రమే ఉంటుంది. 11 మండలాలకే పరిమితమవుతుంది. పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఏ నియోజకవర్గాల్లో పునరావాసం కల్పిస్తే వారిని ఆ జిల్లాలోకే చేర్చే అవకాశం ఉంది. దీనిపై మరింత అధ్యయనం చేయాలనే చంద్రబాబు సూచనతో.. బుధవారం మరోసారి చర్చించనున్నారు.

మార్కాపురం కొత్త జిల్లా ఏర్పాటుతో అక్కడ గిద్దలూరు కేంద్రంగా మరో రెవెన్యూ డివిజన్ ప్రతిపాదించారు. దీంతో ఈ జిల్లాలో మార్కాపురం, కనిగిరితో కలిపి మూడు రెవెన్యూ డివిజన్లు ఉంటాయి. అద్దంకి డివిజన్ ఏర్పాటు ద్వారా ప్రకాశం జిల్లాలో మూడు డివిజన్లు అవుతాయి.

బాపట్ల జిల్లాలోని అద్దంకి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాల్ని ప్రకాశం జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు.

నెల్లూరు జిల్లాలోని కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలోకి, ఇదే సమయంలో గూడూరు నియోజకవర్గం, రెవెన్యూ డివిజన్‌ను తిరుపతి జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలోకి కలపాలని నివేదికలో పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలోని నగరి రెవెన్యూ డివిజన్‌ను తిరుపతి జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు.

## తీరం దాటిన 'మొంథా' తుపాను

మొదటి పేజీ తరువాయి

సమయంలో బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి.

ప్రస్తుతం భూభాగంపై ప్రవేశించిన ఈ తుపాను క్రమంగా బలహీనపడుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే 6 గంటల్లో ఇది తీవ్ర తుపాను నుంచి తుపానుగా బలహీనపడనుందని వెల్లడించారు. తుపాను ప్రభావంతో బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం.. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నాయి. అలాగే కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.తుపాను ప్రభావం రాయలసీమ జిల్లాలపై కూడా ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రకాశం, నెల్లూరుతో పాటు కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. తుపాను తీరం దాటినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. రాగల 24 గంటల్లో ఏపీతో పాటు తెలంగాణ, ఒడిశా, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు.రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు.చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు.పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

# తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు

- మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ



**సికే న్యూస్ ప్రతినిధి:** కేసీఆర్ కు బావ, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు.

# హిమాచల్ ప్రదేశ్ లో జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ కు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుని ఎంపిక.

- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** హిమాచల్ ప్రదేశ్ లో నవంబర్ 2 నుంచి 6 వరకు జరిగే పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కప్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డి.వి శంకర్రావు ఎంపికైనట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారున్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో కేరళలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి హిమాచల్ ప్రదేశ్ లో జరిగే ఫెడరేషన్ కప్ కు ఎంపిక కావడం చాలా హర్షణీయమని తెలిపి సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి మరియు మరో ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ల శిక్షణ వల్లనే ఈ విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ , జీవీ రామిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ , గుగులోతు శోభన్ నాయక్, భోగాల వీరారెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** భద్రాచలం పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీలో గల శ్రీ గోవింద సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అర్చకుని నివాస గృహం కొరకు ఆలయ కమిటీ సభ్యులు నిర్మాణం తలపెట్టగా... కమిటీ సభ్యుడు అనుగోజు నరసింహ చారి ముందుకు వచ్చి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నరసింహ చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అనుగోజు నాగభూషణ చారి, హరినాథ్,బొడ్డోజ శ్రీను, బండారు రమణయ్య, ఆకుల రామారావు, సప్పిడి సత్యనారాయణ, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అను గోజు మధు, ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, ఇల్లా సత్యనారాయణ, కదార్ల రాము,ఇల్లా దుర్గారావు,అరటి కట్ల రాము,వేల్పుకొండ సత్తిబాబు, నరసింహ చారి కుమారులు అను గోజు వినోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జాబ్ మేళాలతో 23,650 మందికి ఉద్యోగాలు!





- విజయవంతంగా మెగా జాబ్ మేళా కార్యక్రమాలు
- ప్రభుత్వ చొరవకు యువత హర్షం.
- ప్రభుత్వ సంకల్పం - సింగరేణి సౌజన్యంతో ఘనంగా ఏర్పాట్లు.
- ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 07 పట్టణాల్లో భారీ జాబ్ మేళా కార్యక్రమాలు.
- పాల్గొన్న 66,965 మంది నిరుద్యోగ యువత
- ఒక ఉత్సవంగా, ఉత్సాహంగా కొనసాగుతున్న జాబ్ మేళాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** ఉద్యోగం ౧ ప్రతీ నిరుద్యోగి స్వప్నం! తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు. అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది. నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు 24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది.

రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాల లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.

మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు.

**మంత్రులు, ప్రజాప్రతినిధుల చొరవతో భారీగా విజయవంతం.**

ఈ జాబ్ మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది పాల్గొనగా 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి. మే 18వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5,100 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3,029 మంది కి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల రావు, సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. మే 24వ తేదీన వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12,000 మందికి పైగా పాల్గొనగా 4,041 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25వ తేదీన రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20,500 మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4,574 మందికి ఉద్యోగాలు లభించాయి. అలాగే 26 వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14,318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4,611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6,547 మందికి పైగా నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3,095 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి.



**సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం ..**

సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ మరియు రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు.సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండి ఎన్. బలరామ్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

# సదరం క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 28,** కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ ( యు డి ఐ డి) కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, మరియు సాంకేతిక సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అలాగే క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయ్‌లెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు.

పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు మరియు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ,అక్టోబర్ 28,** రాష్ట్రంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 28 నుండి 30 వరకు భద్రాచలం డివిజన్ గిరిజన ప్రజలు మరియు గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలనీ, భారత వాతావరణ శాఖ ( ఐఎండి) సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలనీ అన్నారు. సాధ్యమైనంత వరకూ బయటకు వెళ్లకుండా ఉండటమే శ్రేయస్కరమని, ముఖ్యంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్ వైపు అనవసరమైన దూర ప్రయాణాలను నివారించుకుంటే మంచిదని, భారీ వర్షపాతం సమయంలో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించరాదనీ, వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదనీ, వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలనీ, విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు, వైర్లు, మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలనీ,శిథిలావస్థలో ఉన్న, పాడు పడిపోయిన ఇళ్లలలో నివసించకూడదని. మురుగు నీటి కాల్వలు, కల్వర్టులకు దూరంగా ఉండాలనీ, వరద నీటిలో నడవకూడదని, వరద ప్రవహించే వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయకూడదనీ, ప్రజలందరూ సురక్షితంగా ఉండి స్థానిక అధికారులకు సహకరించాలని ఆయన అన్నారు.

# భద్రాచలంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్) అక్టోబర్ 28,**రాష్ట్ర మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా భద్రాచల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సరోజినీ వృద్ధాశ్రమం లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం రోజున భద్రాచలంలో సేవా కార్యక్రమాలు దొడ్డిపట్ల కోటేశ్ నిర్వహించడం ఆనవాయితీగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా భద్రాచలంలోని పలుకు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటుకుంటున్నారు.

సరోజినీ వృద్ధాశ్రమంలో జరిగినటువంటి సేవా కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, జబర్దస్త్ ఫెమ్ రాజమౌళి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొని కేకును కట్ చేసి మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం కోటేష్ సారధ్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెల్లం వెంకటరావు చేతుల మీదుగా వృద్ధుల కొరకు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను వడ్డించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా, పేదల అభ్యున్నతి ధ్యేయంగా వారి అవసరాలను తీరుస్తూ రాజకీయం లో ముందుకు కొనసాగుతున్నటువంటి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను వృద్ధులు, పెద్దవారి మధ్య జరుపుకోవాలని చాలా ఆనందదాయకమని ఇలాంటి కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం ద్వారా మేము కూడా శ్రీనన్న బాటలో పేదలకు సహాయపడేందుకు ముందుకు సాగుతున్నట్టు వారు తెలిపారు. ఈ వృద్ధాశ్రమాల లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి ఆశీస్సులు శీనన్నకు ఎల్లవేళలా తోడు ఉండాలని కోరుకున్నట్టు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ , నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, ఆర్.జి సోషల్ మీడియా కొత్త శ్రీనివాస్, నిట్ట రాజు ,ఎండి జిందా, గాడి విజయ్,బీమవరపు వెంకట్ రెడ్డి, నర్ర రాము, ఎండి నవాబ్ ,ధనకొండ ప్రసన్న గారు, పూలగిరి నాగేంద్ర ,ఆకుల వెంకటరమణ ,పూనెం క్రిష్ణ , చిట్టిమల్ల వికాస్, చర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఇందుల బుచ్చిబాబు, ఇందుల రమేష్ గౌతమ్, శేషు, మల్లీ, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 28,**
జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు.

ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్‌లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి పొంగలేటి జన్మదిన వేడుకలు.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపినారు. మహిళలకు మంత్రి జన్మదిన వేడుకలు సందర్భంగా కిరాణా సరుకులు పంపిణీ చేశారు .కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వంకాయలపాటి శ్రీను ,తన్నీరుచిరంజీవి ,అంబటి బాబు , వంకాయలపాటి రాము ,మంద గోవిందు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, కాంగ్రెస్ నాయకులు నెల్లూరి రమేష్,భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

# వికలాంగుడి మానసికంగా వేధిస్తూ వ్యాపారాన్ని ఇబ్బంది పెడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలి.

- భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి వినతి....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**భద్రాచలం పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న పూల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వికలాంగు డైన గోరంట్ల సూర్యనారాయణ ను అకారణంగా అమానుషంగా వేధిస్తూ ఇబ్బంది పెడుతూ గ్రామ పంచాయతీ వారి సూచనలు పాటించకుండా అక్రమంగా అన్యాయంగా అదనంగా షాపులు నిర్వహించుకుంటు అడిగిన వారిని ఇబ్బంది కలుగజేస్తూన్న వారిపై గ్రామ పంచాయతీ ద్వారా చర్యలు తీసుకోవాలని భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ సొసైటీ సెక్రెటరీ అన్నం సత్తిబాబు, అధ్యక్షులు ఊటుకూరి సాయిరాం, ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షులు మరమం శంకర్, మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు, సామాజిక ఉద్యమకారులు అలవల రాజా పెరియర్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, పూల వర్తక సంఘం అధ్యక్షులు కరెడ్ల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... వికలాంగుడనే కనికరం లేకుండా కావాలనే కాలేజీ గ్రౌండ్ ముందు గ్రామపంచాయతీ అధికారుల సూచనలు ధిక్కరిస్తూ అదనంగా షాపులను ఏర్పాటు చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని గ్రామపంచాయతీ ఈవోని కోరారు. వికలాంగులకు ఉన్న హక్కులను సక్రమంగా అమలు చేయాలని, వికలాంగుల ఉపాధి అవకాశాలను ఆటంక పరచకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ సొసైటీ నాయకులు ఉజ్జగిరి చైతన్య, నంబూరి లక్ష్మీ నారాయణ, పిలక రెడ్డి, పూల వర్తక సంఘం నాయకులు శేఖర్, ప్రభు, కామేశ్వరరావు, రంగారావు, ఖలీల్, రమాదేవి, నాగేశ్వరరావు, రంజిత్ కుమార్,సత్యనారాయణ, ఉమామహేశ్వరి, కస్తూరి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

# నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా... వై విక్రమ్

## ప్రజా సమస్యలకై జరిగే ధర్నా జయప్రదం చేయండి - వై విక్రమ్



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సి పి యం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. సి సి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్లు లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతలు బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్ టి ఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- పాల్గొన్న కోపరేటివ్ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి
- రక్తదాన శిబిరానికి విశేష స్పందన




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మహా జననేత, రాజీలేని రాజసం, ఖమ్మం జిల్లాకి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ వ్యాప్తంగా ప్రధానంగా ఖమ్మం జిల్లాలో అభివృద్ధిని కాంక్షించే మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండల నాయకులు సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రధానంగా భూభారతి ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాలను పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటూ ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం శ్రమిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి సహకార సంఘం తరపున మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కొండపల్లి శేఖర్ రెడ్డి కొనియాడారు .అనంతరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని మండల నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరం వద్ద ,చింతకాని సహకార సంఘ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి , మండల కేబుల్ ఆపరేటర్ సంఘం అధ్యక్షులు,కన్నెబోయిన సీతారామయ్య , మండల నాయకులు మందనపుశ్రీనువాస్, గోగుల శ్రీను,శీలం చైతన్య, కొల్లి ఉపేందర్ ,చల్లా వెంకటేష్,గోగుల వెంకట్,లక్ష్మీనారాయణ తదితరులు రోగుల సహాయర్థం రక్తదానం చేశారు. జన్మదిన వేడుకలు రక్తదానం కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు బోనకల్ ఎం జె పి కళాశాల విద్యార్థులు ఎంపిక

- జిల్లాస్థాయిలో ప్రతిభను ఘనపరిచిన నోము ప్రవీణ్ ఈశ్వర్ రోహిత్ రాకేష్ గణేష్ రాజశేఖర్ ని అభినందించిన ఖమ్మం జిల్లా ఆర్ సి ఓ రాంబాబు ప్రిన్సిపల్ సుష్మ డి సి ఒ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బోనకల్ ఎం జె పి కళాశాల విద్యార్థులు నోము ప్రవీణ్ ఈశ్వర్ రోహిత్ గణేష్ రాకేష్ రాజశేఖర్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. జిల్లాస్థాయిలో నిర్వహించినటువంటి రగ్బీ పోటీలో చక్కని ప్రతిభ ఘనపరిచి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఆర్సిఓ రాంబాబు ప్రిన్సిపాల్ సుష్మా డిసిఓ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభతో ముందుండి ఈరోజు రాస్తాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం విద్యార్థులను అభినందించారు విద్యార్థిని అభిరుచులను పరిగణంలోకి తీసుకున్న వారి ఆసక్తికి తగిన శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్స్ అయినటువంటి పి వెంకటేశ్వర్లు జి రవి ని కూడా కళాశాల యజమాన్యం అభినందించడం జరిగింది కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ అయినటువంటి పి వెంకటేశ్వర్లు జి రవి మాట్లాడుతూ క్రీడాకారుల పట్ల ఉన్న ఆసక్తి వలన తాను చెప్పిన విధంగా క్రీడల పట్ల మెలకువలని నేర్చుకోవడం వలన నిరంతరం తన్ను ప్రేమించడం వలన ఈ యొక్క విజయాన్ని సాధించగలిగారు అని వారు వివరించడం జరిగింది ఇట్టి విజయాన్ని సాధించినటువంటి విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం కూడా అభినందించడం జరిగింది

# చల్లా బాబురావు పార్థీవ దేహంకి నివాళులర్పించిన చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామస్తులు శ్రీ చల్లా బాబురావు అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహం వద్ద చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం తరపున పుష్పగుచ్చాలను ఉంచి నివాళులర్పిస్తున్న బండి వెంకట నారాయణ శ్రీ తేలుకుట్ల శ్రీనివాసరావు పెనుగొండ ఉపేందర్ చల్లా కృష్ణారావు బాదం శ్రీనివాసరావు ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంట్యాల పుల్లయ్య మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# నవంబర్ 2న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్
- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) అక్టోబర్28:**చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ నవంబర్ 2 ఆదివారం రోజున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని సాన్ జాన్ స్కూల్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. 50సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకురావాలన్నారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి,వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చౌట లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శిలు మోటే మహేందర్, పబ్బతి వెంకటేశం, ఆలే మురళి, ఆవుల రాజు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట సందీప్ గౌడ్, ఊదరి నరసింహ,, తీగుళ్ల ప్రవీణ్, శేఖర్ రెడ్డి, ఈశ్వర్, సాయి నేత, డాకోజీ సతీష్, అమీర్ పాష, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి

- ఏసిపి మధుసూదన్ రెడ్డి




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) అక్టోబర్28:**పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చౌటుప్పల్ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందు ఏసిపి మధుసూదన్ రెడ్డి రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురవుతున్నటువంటి రక్తం కొనుక్కోలేనటువంటి నిరుపేద ప్రజలకు మనం ఇచ్చే రక్తం వల్ల ఒక ప్రాణం కుటుంబాలు నిలుస్తాయని అన్నారు. ప్రజల రక్షణకై విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు రక్తదాన శిబిరం వల్ల నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, సీఐ మన్మధ కుమార్, జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, సిలువేరు మంగయ్య గోశిక కరుణాకర్ ,మోగుదాల రమేష్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, దాచేపల్లి శ్రీనివాస్ ,కామిశెట్టి చంద్రశేఖర్, పోలోజు రాజు, సూరోజు సత్యనారాయణ చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి, చౌటుప్పల్ పోలీస్ శాఖ సిబ్బంది రక్తదాన దాతలు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం, రేమిడిచర్ల గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు

- ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా, రైతులకు నిరంతర విద్యుత్ అందించేందుకు, పరిశ్రమలకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ ఉపకేంద్రం నిర్మాణం పూర్తయిన తరువాత పరిసర గ్రామాలకు నిరంతర, స్థిరమైన విద్యుత్ సరఫరా లభించనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**

రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె ) ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాల పై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, మరియు శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు.

అనంతరం గిరిజన ఉపాధి పథకం ( ట్రైబల్ సబ్ ప్లాన్ ) కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టు పురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనది అని పేర్కొన్నారు.

తరువాత కలెక్టర్ కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, మరియు రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, మరియు రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు తార్పాలిన్లు మరియు వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు.

ఈ కార్యక్రమం లో శాస్త్రవేతలు డాక్టర్. హేమ శరత్ చంద్ర మరియు బి. శివ, రైతులు సంబధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలం రెమిడిచర్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రోడ్డు పైకి నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ పైప్‌లైన్‌ను మరింత పొడిగించి, కాలువలలో ఉన్న పూడికను తక్షణమే తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడమే మన ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు.



# ప్రజా ప్రభుత్వం లో మరో మైలు రాయి.......

## ఎన్నెల్లో ఎదురుచూస్తున్న చిన్నమండవ - చొప్పకట్లపాలెం రోడ్డు పనులకు శ్రీకారం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలపరిధిలోని చిన్నమండవ గ్రామంలో, గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలమేరకు చిన్నమండవ నుండి చొప్పకట్లపాలెం వెళ్ళ రోడ్డు ను బిటి రోడ్డు గా మార్చుటకు విధివిధానాలు వచ్చాయి అట్టి రోడ్డును %ూడ=ూజు% మరియు వారి సిబ్బంది వచ్చి వాల్యూషన్ వేయడం జరిగినది అట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, మండల సేవదళ్ అధ్యక్షులు పర్చగాని సతీష్, మండల కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు ఆత్మకూరి రవికుమార్ గౌడ్,వలపట్ల రమేష్, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు, మరియు గత పది సంవత్సరాలలో ఏ ఒక్క రోడ్డు కూడా పోయని %దీ=ూ% ప్రభుత్వం, అని కాని ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటినుండి అనేక రోడ్లు తిమ్మినేనిపాలెం రోడ్డు, పొల్లంపల్లి రోడ్డు పూర్తి అవుతున్నాయి అని అనేకమంది రైతులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు, వారందరు మండల నాయకులకు మరియు భట్టివిక్రమార్క కి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు

# చేగుంట పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**అక్టోబర్ 28 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల త్యాగం సందర్భంగా మంగళవారం చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, “రక్తదానం చేయడం మహాదానం. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం వారికీ ప్రాణదానం అవుతుందని. పోలీసు అమరవీరుల స్మరణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం,” అని అన్నారు. మంగళవారం నాడు 105 మంది యువత పెద్ద ఎత్తున రక్తదానం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

సర్కిల్ పరిధిలోని యువత, పోలీసు సిబ్బంది, చురుకుగా పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటారని.రక్తదానం చేయడం వల్ల శారీరక,ఆరోగ్యం, మెరుగుపడటమే కాకుండా, అవసరమైన సమయాల్లో ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని సూచించారు.



ఈ కార్యక్రమం రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, తూప్రాన్ సి ఐ కృష్ణ గౌడ్ చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చిన్న శంకరంపెట్ ఎస్సై నారాయణ గౌడ్, వెల్దుర్తి ఎస్ఐ రాజు, చేగుంట ఎస్ ఐ 2 బిక్య నాయక్,చేగుంట ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యన్నారాయణ కు నివాళులు అర్పించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు




**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి:**మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణించడం తో వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు .ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చితారు నాగేశ్వరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, రైతు నాయకులు చావ వేణు బాబు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యెన్నం శెట్టి అప్పారావు, దిల్ తదితర నాయకులు హాజరైనారు.

# కుంభం శ్రీరామ్ రెడ్డి పెండ్లికి రావాలని సీఎం ని ఆహ్వానించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 28.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో కలిసి నవంబర్ 7 న హైదరాబాద్ హైటెక్స్ లో జరిగే తన కుమారుడు శ్రీరాం రెడ్డి వివాహానికి వచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించాలని కోరుతూ వివాహా ఆహ్వాన పత్రికను అందజేసారు.. ఈ కార్యక్రమంలో కుంభం కీర్తి రెడ్డి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మధిరలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం స్థానిక %ఖఎ=% హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అనేకమంది అభిమానులు రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు....

ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, యర్రగుంట రమేష్, మొగిలి అప్పారావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, బండి వెంకటేశ్వర్లు, ఐలూరి జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పూర్ణయ్య, సుభాష్, నరసింహారావు, బుర్రా వెంకటనారాయణ, బాధా కృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, గొడుగు కృష్ణ, నరోత్తమ రెడ్డి, గాలి కృష్ణ, గుండ్ల రత్నబాబు, చిలకా రాజేంద్ర ప్రసాద్, వెంపాటి ప్రభాకర్, షేక్ సలీం, అక్కినపల్లి నాగేశ్వరావు, రాము, సోమ రవికాంత్, తమ్మిశెట్టి బాలకృష్ణ, కాశి కోటేశ్వరరావు, కూరపాటి రమేష్, ఇర్మియా, వెంపాటి రమేష్, దోర్నాల మణిబాబు, తుపాకుల శ్రీనివాసరావు, యర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు .....







# గాయత్రి కళాశాల విద్యార్థుల ఎన్ ఎస్ ఎస్ శిబిరం.

- నాలుగవ రోజు కొనసాగిన ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న
- ప్రిన్సిపాల్ సునీల్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** గాయత్రీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చింతకాని మండల పరిధిలోని రఘవాపురం గ్రామం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమంలో భాగంగా రఘువాపురం గ్రామానికి చెందిన వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బస్ స్టాప్ ను విద్యార్థులు శుభ్రం చేశారు. ఈ స్టాప్ వద్ద వందనం, బస్వాపురం, లచుగూడెం గ్రామాలకు వెళ్లే దారుల్లో కేంద్రంగా ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా పీఓ జయప్రద మాట్లాడుతూ వాలంటీర్స్ చాలా చురుకుగా పనిచేస్తున్నారని, గ్రామములో ఇంకా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి వాలంటీర్స్ ను టీమ్ లుగా చేసి సర్వే నిర్వహించడం కోసం అన్ని అంశాల పట్ల అవగాహన కలిగించే విధంగా ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు, కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్, డైరెక్టర్ కె. కుటుంబ రావు, కళాశాల %చీూ% ప్రోగ్రామ్ ఆఫీసర్ జయప్రద కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రజల ఆరోగ్యము, రక్షణే బిజెపి పార్టీ లక్ష్యం

- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి వినతి పత్రం
- చెత్త లారీలను బాలాజీ నగర్ గుండా తిరగనివ్వమని హామీ ఇచ్చిన పోలీస్ బృందం






**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి నుండి విచ్చలవిడిగా తిరుగుతున్న జిహెచ్ఎంసి చెత్త లారీలు పట్టించుకోని అధికారులు జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ ఆధ్వర్యంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదులు గారిని మరియు ట్రాఫిక్ సీఐ శివశంకర్ గారిని కలిసి జవహర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ చెత్త లారీల పైన కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన పోలీసు అధికారులు జవహర్ నగర్ ప్రజల సమస్య దృష్టిలో ఉంచుకుని ఈరోజు నుండి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా చెత్త లారీలు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేయడంజరిగింది. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే జిహెచ్ఎంసి చెత్త లారీల విషయంలో త్వరలోనే జవహర్ నగర్ కమాన్ దగ్గర టెంట్ వేసుకొని కూర్చుంటామని ఈ సందర్భంగాతెలియజేస్తున్నాం. ఈకార్యక్రమంలో జవహర్ నగర్ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శి వేపుల సన్నీ, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్లు ఇవ్వండి మహాప్రభో.....






- మంచినీళ్ల కోసం అష్ట కష్టాలు పడుతున్న జనం పట్టించుకోని అధికారులు
- మంచినీళ్ల కోసం రోడ్డెక్కిన జనం
- బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతోరాస్తారోకో

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్. రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో గత 20 రోజులుగా మంచినీళ్లు రాకపోవడంతో ఆగ్రహించిన జనం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు.

గత 20 రోజులుగా నీళ్లు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని, తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఎదురైందని, అధికారులకు చెప్పినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో రాస్తారోకో నిర్వహించేవలసి వచ్చింది అని, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు.

స్థానిక ఎంపీ ఓ మరియు ఎంపీడీవో గారు వచ్చి ప్రజలను సమదాయించే ప్రయత్నం చేయగా ఇన్ని రోజులుగా నీళ్లు రాకుండా అనేక ఇబ్బందులు పడుతూ ఉంటే అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్టుగా ఉండటం మంచి పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి గారు ప్రశ్నించారు. మరమ్మత్తులను వెంటనే చేయించి 24 గంటలు దాటకుండా నీళ్లు ఇచ్చే లాగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించడం జరిగింది. ఎంపీ ఓ శ్రీకాంత్ నాయుడు స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీళ్లు వచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పడంతో రాస్తా రాకుండా విరమించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ ముడిగతిరుపతి యాదవ్ , సిరుమర్తి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కల్లూరు సతీష్, వెంకట్ రెడ్డి మీనయ్య ,సాయి, ఎట్టి పాపారావు మరియు మహిళలు జంపాల దేవి, తంగిళ్ళపల్లి ,రమాదేవి శారద ,అనసూర్య, వెంకట నర్సు ఇంకా అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు.

- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
- ఎస్పీ రోహిత్ రాజు.
- నిషేధిత గంజాయిని రవాణా చేసే వారిపైనే కాదు, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలి.
- "చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలి.
- జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీస్ అధికారుల తో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పై క్రమ శిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల తో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్ల పై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల కు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారి పై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసు ల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) ,వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారుల తో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో గిరిజన రైతుల అభివృద్ధికి భారత్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ కార్యక్రమాలు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**

జిల్లాలో పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ ( బి ఆర్ ఎల్ ఎఫ్) ఆధ్వర్యంలో సమగ్ర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి భారత్ లైవ్లిహుడ్ సంస్థ ప్రతినిధులు మరియు జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎల్ ఎఫ్ ప్రాజెక్టు అమలుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సంస్థ దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర లలోని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం మరియు కరకగుడెం మండలాలు ప్రాధాన్యతా మండలాలుగా ఎంపిక చేయబడి, గ్రామీణ గిరిజన ప్రజల జీవనోపాధి, ఉపాధి అవకాశాలు మరియు వ్యవసాయాభివృద్ధి దిశగా ఈ సంస్థ కార్యక్రమాలు కొనసాగనున్నాయని ఆయన వివరించారు.

ఈ సంస్థ యొక్క తాత్కాలిక కార్యాలయం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిందని, అక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు.

ప్రాజెక్టు పరిధిలో మూడు మండలాలకు బ్లాక్ అధికారులు, అలాగే 24 సీఆర్పీ( కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) నియమించబడతారని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంస్థ కార్యకలాపాలు అన్ని శాఖల సమన్వయంతో సాగుతాయి. ముఖ్యంగా ఐటిడిఏ, డి ఆర్ డి ఏ, అటవీ, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన మరియు మత్స్యశాఖలు తదితర కలిసి పని చేస్తూ, సుమారు 75 వేల ఎకరాల విస్తీర్ణంలో సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

అంతేకాకుండా, చిన్న కారు గిరిజన రైతుల అభివృద్ధి కోసం సృజనాత్మక సీడ్ బ్యాంకులు, డెయిరీ ఫార్ములు, పట్టు పరిశ్రమలు మరియు సమీకృత వ్యవసాయ యూనిట్లు స్థాపించడం ద్వారా గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే ఈ సంస్థ ఉద్దేశ్యమని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు హెచ్డిఎఫ్సి బ్యాంక్ నుండి ఆర్థిక సహకారం అందజేయబడుతుందని ఆయన వెల్లడించారు.

సంబంధిత విభాగాధికారులు ు ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, అలాగే మండల వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన శాఖాధికారులు పరస్పర సమన్వయంతో గిరిజన చిన్న మరియు సన్నకారు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

రైతుల ఆదాయం పెంపు, పేదరిక నిర్మూలన మరియు సుస్థిర జీవనోపాధుల ప్రోత్సాహం ద్వారా జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల దనపు కలెక్టర్ విద్యా చందన, ఏపీవో జనరల్ డేవిడ్ రాజు,వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, జిల్లా లేట్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు , భారత్ రూరల్ లైవ్లిహుడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, మరియు ఇతర సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.



# రాచకొండ జోన్ పరిధిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

సైకిల్ ర్యాలీలలో ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్, యాదాద్రి భువనగిరి, మల్కాజిగిరి, మహేశ్వరం జోన్ ల డీసీపీల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఈ వారం రోజుల్లో రాచకొండలో బ్లడ్ డైనేషన్ క్యాంప్ లు, ఎస్ఏ రైటింగ్ కాంపిటీషన్, షార్ట్ ఫిలిం కాంపిటీషన్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ ర్యాలీలలో పోలీసులతో పాటు ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి డయల్ -100, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, మరియు సీసీ కెమెరాల ఉపయోగాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 21 నుండి ఈనెల వరకు 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలునిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసులకి పది రోజులపాటు సంస్మరణ వారోత్సవాలునిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని సూచించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి, అలాగే గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విద్యార్థులు ఉత్సావంతంగా పాల్గొని పోలీసులకు నివాళులు అర్పించారు.ద

# దివంగత సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన ఎంపీ వద్దిరాజు



**సికే న్యూస్ ప్రతినిధి** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహాన్ని ఉంచిన పాడే మోసారు. ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,వారి బంధువులతో కలిసి స్వర్గీయ సత్యనారాయణ పార్థివదేహాన్ని ఉంచిన పాడేను కొంత దూరం మోసి, అంత్యక్రియలలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.





# ఉద్యోగం- ప్రతీ నిరుద్యోగి స్వప్నం!

## సింగరేణి ఏర్పాట్లపై సర్వత్రా హర్షం

సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ఈ భారీ మెగా జాబ్ మేళా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించింది. స్టాల్స్ ఏర్పాటు, ప్రచారం, భోజనం, హైదరాబాద్ నుంచి విచ్చేసిన ప్రైవేటు కంపెనీల ప్రతినిధులకు సౌకర్యాలు, మంచినీటి వసతి, సింగరేణి అధికారులు ,ఉద్యోగులు, సింగరేణి సెక్యూరిటీ మరియు రెస్క్యూ విభాగం వారి సేవలను ప్రజా ప్రతినిధులు, హాజరైన నిరుద్యోగ యువత ప్రత్యేకించి కొనియాడారు.సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా సింగరేణి ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో నిర్వహించే సామాజిక బాధ్యత కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలకు సంస్థ సంపూర్ణ సహకారం అందించనుందని, ఈ ద్వారా స్థానిక యువతకు, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి తన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. త్వరలోనే కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో మెగా ఉద్యోగ మేళాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు



**సి కె న్యూస్ ప్రతినిధి:** తగిన విద్యార్హతలు ఉన్నా, హైదరాబాద్ నగరంలో కంపెనీల చుట్టూ తిరిగినా ఉద్యోగం లభిస్తుందన్న హామీ ఉండదు.అలాంటి పరిస్థితుల్లో, పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువత ముంగిటకే హైదరాబాద్లోని ప్రముఖ కంపెనీలను తీసుకువచ్చి, వారి అర్హతలకు తగిన ఉద్యోగాలను ఎంచుకునే అరుదైన అవకాశాన్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కల్పిస్తోంది.నిరుద్యోగుల ముఖాలపై వెలుగులు నింపుతూ, సింగరేణి గత ఆరు నెలలుగా మెగా ఉద్యోగ మేళాల రూపంలో ఒక బృహత్తర యజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తోంది. దాదాపు24 వేల మంది యువతకు కొలువులను కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపింది.రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి సింగరేణి చిరు తోడ్పాటు..రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం... మెగా జాబ్ మేళా కార్యక్రమాల నిర్వహణ ద్వారా కార్యరూపం దాల్చి విజయవంతంగా నడుస్తోంది. రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆలోచనలతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో గత ఆరు నెలల కాలంలో 7 పట్టణాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమాలలో 66,965 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా, వీరిలో 23,650 మందికి ఉద్యోగాలు లభించడం విశేషం. ఇంత భారీ ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించడం, పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడం బహుశా ఇదే ప్రథమం. ఏడవ తరగతి మొదలు పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు గల వారితో పాటు, టెక్నికల్, మెడికల్, పారామెడికల్ తదితర అన్ని విద్యార్హతలు గల వారికి ఇక్కడ తమ అర్హతలకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకునే అవకాశం దక్కింది. హైదరాబాద్ ప్రాంతం నుండి ఒక్కొక్క జాబ్ మేళా కార్యక్రమంలో 100 నుండి 250 వరకు పలు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.

మైకుల ద్వారా, పోస్టర్ల ద్వారా, కరపత్రాల ద్వారా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో ఈ జాబ్ మేళా కార్యక్రమాలు మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఉన్న యువతను విశేషంగా ఆకర్షించాయి. యువతీ యువకులు వేలాదిగా తరలి రావడంతో పట్టణ ప్రాంతాలు ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారని జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువత, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రశంసలు కురిపించారు.

**మంత్రులు, ప్రజాప్రతినిధుల చొరవతో భారీగా విజయవంతం.**

ఈ జాబ్ మేళా కార్యక్రమాలను సంబంధిత ఏరియాల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. దీంతో ఈ కార్యక్రమాల నిర్వహణ గురించి ప్రతీ గ్రామంలో విస్తృత ప్రచారం జరిగింది. వారు విస్తృతంగా నిర్వహించిన ప్రచారం వల్ల పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమాలను ఏప్రిల్ 21వ తేదీన మధిర నుంచి ప్రారంభించారు.



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు సారథ్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది పాల్గొనగా 2,300 మందికి ఉద్యోగాలు లభించాయి. అదే నెల 27వ తేదీన భూపాలపల్లిలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సారథ్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 3,500 మంది పాల్గొనగా 2,000 మందికి ఉద్యోగాలు లభించాయి.

మే 18వ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన జాబ్ మేళాలో 5,100 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 3,029 మందికి ఉద్యోగాలు లభించాయి. స్థానిక ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ హర్కర వేణుగోపాలరావు, సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మే 24వ తేదీన వైరా పట్టణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో భారీగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 12,000 మందికి పైగా పాల్గొనగా 4,041 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 25వ తేదీన రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్ నగర్ లో నిర్వహించిన అతి పెద్ద జాబ్ మేళా కార్యక్రమంలో 20,500 మంది యువత పాల్గొన్నారు. వీరిలో 4,574 మందికి ఉద్యోగాలు లభించాయి.

అలాగే 26 వ తేదీ ఆదివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మొత్తం 14,318 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా వీరిలో 4,611 మందికి ఉద్యోగాలు లభించాయి. ఖమ్మం ఎంపీ శ్రీ రామసహాయం రఘురామ్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి రాగమయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అదే రోజు బెల్లంపల్లిలో జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 6,547 మందికి పైగా నిరుద్యోగ యువత ఈ కార్యక్రమానికి తరలివచ్చారు కాగా 3,095 మందికి ఇక్కడ ఉద్యోగాలు లభించాయి.

## ప్రతి విద్యార్థికి చదువుతోనే భవిష్యత్తు అనే సందేశం చేరేలా చేయాలి..

- జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..
- అడ్మిషన్లు, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు అవసరం..
- జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,**జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మౌలిక సదుపాయాల పై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రిన్సిపాల్‌లు మరియు ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుతీకరణ, త్రాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. విద్యుతీకరణ పనులు అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు.

కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల నాణ్యత, ఉచిత విద్యా వాతావరణం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని



సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లి దండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా “చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది” అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

కళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌లు కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించగా, కలెక్టర్ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల ఆధారంగా కళాశాలలకు ర్యాంకులు ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.


జిల్లాలోని ప్రతి కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పరిశీలించి, తక్కువ ఫలితాలు నమోదైన కళాశాలల కారణాలను విశ్లేషించారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ మరియు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తాం..

- నిబంధనలకు అతిక్రమించిన ఆటోలపై కఠిన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తాం...
- పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి



**పెబ్బేరు అక్టోబర్28 (సి కే న్యూస్)**మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని, డ్రైవింగ్ పై అవగాహన లేని మైనర్లు ప్రమాదాల బారిన పడటంతో పాటు ప్రమాదాలకు కారణమవుతున్నారని ఎస్ఐ యుగేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన కలం నిఘా న్యూస్ విలేఖరితో మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వారి కదలికలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆయన సూచించారు.పిల్లలపై వున్న ఇష్టంతో ఖరీదైన ద్విచక్ర వాహనాలను,మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో వారు తమ కష్టం విలువ తెలియక మత్తు పదార్థాలకు బానిసలై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని..ఇటువంటి వారిపై తల్లి దండ్రులు దృష్టి సారించాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను, కూలీలను తరలిస్తున్నారని, అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. కొందరి నిర్లక్ష్యం కారణంగా అనేక మంది మరణాలకు కారుకులవుతున్నారని తెలిపారు. నిబంధనలకు అతిక్రమించిన ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని హెచ్చరించారు

## భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోనీ వరంగల్ క్రాస్ రోడ్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిగారి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి మరియు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు గార్లు కేక్ కట్ చేసి టపాసులు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ మంత్రి గారు ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్ట అయశ్వర్యాలతో కల కాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి. సుబ్బారావు, సీతారాములు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎన్ పి చారి, కొంపల్లి. మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి. బధ్రకాళి,మారేమ్మా తల్లి గుడి డైరెక్టర్ చీకటి. శ్రీను, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు యాకోబ్,సంగయ్య,వెంపటి. వెంకన్న, వడ్లకొండ భుజంగరావు, సురేష్ రెడ్డి, రమేష్,కిరణ్, ప్రసాద్ రెడ్డి,శేష్ రెడ్డి,శివ లింగం,గోపి సార్, యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన. సాయి, మైనారిటీ నాయకులు హుస్సేన్, జరీనా,పొన్నేకంటి. నారాయణ, ప్రకాష్ రెడ్డి, నాగయ్య, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల జలగం నగర్ నందు శ్రీనివాస రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కట్ చేసిన అనంతరం పెద్ద తండా పరిధిలో గల మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం లో మానసిక వికలాంగులతో కేక్ కట్ చేయించి అన్నధాన కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిథి గా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు హాజరయ్యారు, వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబ్బటి సుబ్బారావు, కందుకూరు వెంకటనారాయణ, బానోత్ కిషోర్, బానోత్



హరి,అశోక్ నాయక్,పాలేరునియోజక వర్గ అత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సంగయ్య,శేషిరెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, రాము మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్

సికే న్యూస్ ప్రతినిధి

ఖమ్మం : వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు ... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పలవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

## ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు





# నేడు కార్పొరేషన్ ఆఫీస్ వద్ద ధర్నా... వై విక్రమ్

### ప్రజా సమస్యలకై జరిగే ధర్నా జయప్రదం చేయండి - వై విక్రమ్


సికే న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలపై ఈనెల 29 బుధవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నట్లు సిపిఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ తెలిపారు. మంగళవారం పార్టీ టూ టౌన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం లేదు అని, కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కూడా నత్తనడకన సాగుతోంది అని ఆరోపించారు. అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదు అని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ పేదలు తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోతున్నాయి అని విమర్శించారు. రెండు వేల పెన్షన్ పెంచుతాం అని చెప్పిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని హడావిడి చేసి అసలైన అర్హులకు రేషన్ కార్డులు అందలేదు అని పేర్కొన్నారు. నగరంలో ప్రధానమైన రహదారులు విస్తరణ చేయాలని కొద్దికాలం ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. కొన్ని రహదారులు విస్తరణ పేరుతో సగం, సగం చేసి వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విలీనమైన గ్రామాల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలు చాలా డివిజన్లు లో పెండింగ్లో ఉన్నాయి అని తెలిపారు. మరోవైపు కుక్కల, కోతలు బెడద తీవ్రంగా వుంది అని గుర్తు చేశారు. నగరంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఖమ్మం త్రీ టౌన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.



దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారం కోసం పాలకవర్గం వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. వైరా రోడ్ లో పాదచారులు కోసం మినీ ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బైపాస్ రోడ్ ఎన్ టి ఆర్ సర్కిల్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి అని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న పలు ప్రజా సమస్యలపై బుధవారం జరగబోయే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు పోక్సో కేసులో వ్యక్తికి 20 సం" కఠిన కారాగార శిక్ష.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 28,పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్. అదనపు ఛార్జ్) ఎస్.సరిత మంగళవారం తీర్పు చెప్పారు మణుగూరు మండలం, వాగు మల్లారం కు చెందిన యువతి తన ఫిర్యాదులో మైనర్ అమ్మాయినీ మణుగూరు మండలం జానంపేట కు చెందిన గాడిద శ్రీనివాస్ పై 2024 /06/12వ తేదీన ఆగాయిత్యం చేయగా వారు మణుగూరు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేసుకోగ, సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి.రవీందర్ రెడ్డి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు..... కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు. శ్రీనివాస్ పై నేరం రుజువు కాగా 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారు తను జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ సయ్యద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) అశోక్ లు సహకరించారు.....